# Andhrajyothy

ఆంధ్రజ్యోతి

# 16/03/2018

# Page # 07

## సూర్యోదయ్

# కొత్త శాఖ ప్రారంభం

ప్యారీస్, మార్చి 15: స్థానిక నంగనల్లూర్‌లో సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎస్ఎఫ్‌బీ) కొత్త శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంస్థ మేనేజింగ్‌డైరెక్టర్ భాస్కర్‌బాబు తమ సంస్థ వినియోగదారులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. గతంలో సూర్యోదయ్ మైక్రో ఫైనాన్స్‌గా ఉన్న తమ సంస్థ అంచలంచెలుగా అభివృద్ధి చెంది ఇటీవల ఎస్ఎస్ఎఫ్‌బీగా రిజర్వుబ్యాంకు అంగీకారంతో మారిందన్నారు. ప్రస్తుతం తమిళనాడుతో పాటు పుదుచ్చేరి, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిస్సారాష్ట్రాలలో మొత్తం 25 శాఖలు పనిచేస్తున్నాయని తెలిపారు. సమావేశంలో బ్యాంకు ప్రతినిధులు పవన్‌టాండన్, దారావ్యాస్‌లు కూడా పాల్గొని బ్యాంకు కార్యకలాపాలను తెలిపే కరపత్రాన్ని ఆవిష్కరించారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భాస్కర్‌బాబు, పవన్‌టాండన్, దారావ్యాస్